# కర్నూలు | నంద్యాల వార్త

12 డిసెంబరు, 2022 సోమవారం పేజీలు 4






## ఓటుతో వైసిపికి గట్టిగా బుద్ధి చెప్పాలి..!

**- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మీనాక్షినాయుడు**



**ఆదోని,డిసెంబరు 11,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో ఓటుతో వైసిపికి గట్టి బుద్ధి చెప్పాలని మాజీ ఎమ్మెల్యే,టిడిపి ఇంచార్జ్ మీనాక్షినాయుడు అన్నారు. ఆదివారం పట్టణంలోని కార్వన్‌పేట,ప్రకాష్‌నగర్, న్యూ గాంధీనగర్ వార్డులలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. తెదేపా ఇంచార్జ్ మీనాక్షినాయుడు ఇంటింటికి తిరిగి ప్రజలతో మమేకమై వార్డు సమస్యలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి క్లస్టర్ యూనిట్ సభ్యులు,తెలుగు తమ్ముళ్లు, కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మీనాక్షినాయుడు మాట్లాడుతూ రాష్ట్ర పరిస్థితులను ప్రజలకు తెలియజేయడానికి టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం చేపట్టారన్నారు. అందులో భాగంగా ఆదోని నియోజకవర్గంలో పర్యటిస్తున్నామని తెలిపారు. వైసిపి అధికారం చేపట్టినప్పటి నుంచి కరెంటు చార్జీలు విపరీతంగా పెంచారన్నారు. తెదేపా వేసిన రోడ్లు,లైట్లు తప్ప ఈ ప్రభుత్వం వేసింది.. చేసింది..శూన్యమన్నారు. పంచాయతీల్లో అర్థరూపాయి కూడా నిధులు లేకుండా చేశారన్నారు. కరెంటు చార్జీలు శ్లాబులు మార్చి అడ్డగోలుగా బాదుడే..బాదుడుగా..పెట్రోల్, డీజిల్ ధరలు దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అధికమని కేంద్రప్రభుత్వ సర్వే ప్రకారం తెలుస్తుందన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందని,ఆడబిడ్డలకు భద్రత లేదని,అభివృద్ధి జాడే లేదన్నారు. ఈ సమస్యలన్నీ పోవాలంటే తిరిగి చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేయాలన్నారు. రోజురోజుకు టిడిపికి ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి వైసిపి నాయకులు బెంబేలెత్తుతున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో వైసిపి సర్కారుకు ఓటుతో గట్టిగా బుద్ధి చెప్పి టిడిపిని గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్వన్‌పేట టిడిపి ఇంచార్జ్ మాభాష, నాయకులు రంగన్న,నాగప్ప,జగదీష్,ఈరన్న,నారాయణ, మల్లికార్జున,వీరేష్, నాగేందర్‌రెడ్డి, శివశంకర్, శాంతి,రామాంజి,తేజ,బాబునాయుడు,బుద్దారెడ్డి, లక్ష్మీనారాయణ,తిమ్మప్ప, జయరాం, గోపాల్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

---

**కాయ్ రాజా కాయ్... పాసు పుస్తకం జిరాక్స్‌కు ఒక్కో రైతుకు రూ.10 వేల అడ్వాన్స్ అంటూ పేదల భూములపై వాలుతునన గద్దలు, బడా వ్యాపారుల కన్ను పడగా రైతుల అమాయకత్వం అవసరాలను అనుకూలంగా మార్చుకొని పిలవని పేరంటంలా వేలు, లక్షలు పర్సంటేజీల కోసం మధ్య దళారులు పడగవిప్పి బుసగొట్టడంతో వారి కోరల ఉచ్చులో ఇరుక్కుపోతున్నారు. మూడు గ్రామాల ప్రభుత్వ భూములను ఒక ఎకరాకు రూ.3.50 లక్షలు ఇచ్చి కొంటామని మాట ఆ నోట ఈ నోట శరవేగంగా వ్యాపించింది. ప్రభుత్వ సర్వే లేదు. అనుమతి లేకున్నా ప్రభుత్వ భూములు కొనుగోలు చేస్తామంటూ రైతులకు అడ్వాన్స్ ఇచ్చేందుకు దళారులను రంగ ప్రవేశం చేయించారు.**

**మిడుతూరు, ప్రభాతవార్త :**

• వివరాలు 2లో

**- వెనక ఉండి నడిపిస్తున్నది ఎవరు..!?**

**- బడా వ్యాపారుల కన్ను**

**- ఒక్కొక్క రైతుకు రూ.10 వేలు అడ్వాన్స్**

**- మధ్య దళారుల ఉచ్చులో రైతులు**

**- గ్రామాల్లో టాంటాం వేయిస్తామన్న తహసీల్దార్**



# పేదల భూములపై.. వాలుతున్న గద్దలు..!

---

## సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దు..

**- ఆకర్శితులైతే నేరాగాళ్ళ చేతిలో నిలువుదోపిడి : ఎస్పీ**



**నంద్యాల క్రైం, డిసెంబరు 11, ప్రభాతవార్తః** సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి సూచించారు. ఆదివారం తనక్యాంపు కార్యాలయంలో మాట్లాడుతూ బ్యాంకు నుంచి ఫోన్‌చేస్తున్నా వారిపై అశపడి అకర్శితులై నేరాగాళ్ల చేతుల్లో చిక్కుకొని నిలువుదోపికి గురయ్యే అవకాశం ఉందని డబ్బులు పోయాక బాధపడడం కంటే ముందస్తు జాగ్రత్త వహించాలని ఆయన తెలిపారు. ఎఫ్‌జి క్లిక్‌చేసి 4జి నుంచి 5జికి మారమని లింకువచ్చిందా? తస్మాత్ జాగ్రత్త ఉండాలి. 5జి సేవలు పొందాలంటే జి సిమ్ సపోర్టుచేసే ఫోన్ ఉండాలి కానీ లింకులు, ఓటిపిలు కాదు సైబర్ మోసం జరిగితే 1930కి కాల్ చేయండి మోసపూరిత డబ్బు సైబర్ నేరగాళ్ళ చేతికి పోకుండా ఫ్రిజ్‌చేయవచ్చన్నారు. ఎన్‌సిఆర్‌పి పోర్టల్‌లో ఫిర్యాదు చేస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్ తక్షణమే స్పందిస్తారు. మీ బ్యాంకు అకౌంటు నంబరు, వన్‌టైం ఫార్వర్డును బ్యాంకు పిన్ నంబరును, సిసివి నంబరును సున్నితమైన వివరాలు ఏవరితోనైనా పంచుకవడం ద్వారా మీ ఖాతా ఖాళీ అయ్యే అవకాశం ఉంటుది. తక్కువ వడ్డికి రుణాలు ఇస్తామని కాల్‌మెసెజ్ చేస్తుంటారు. వారిబారీన పడవద్దని సూచించారు. బ్యాంకు వినియోగదారుల సెల్‌నంబరుకు వచ్చే ఓటిపిని ఏవరికి తెలియకుండా జాగ్రత్తలు పాటిస్తు ఓటిపిని పంచుకోవద్దని సూచించారు. బ్యాంకు వినియోగదారులకు బ్యాంకు అధికారులు ఎలాంటి సందర్భాలలో మొబైల్ ద్వారా సంప్రదించి వివరాలు అడగరని వీటిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి కాల్స్‌కు సమాధానం ఇవ్వకూడదు. బ్యాంకు రుణాల పేరుతో అపరచితులు ఫోన్‌చేస్తే క్రిడెట్ కారు , డెబిట్‌కార్డు లాంటి సమాచారాలు అడిగిన ప్పుడు సమాధానం చెప్పకూడదని సూచించారు. మెసెజ్‌లో, మెయిల్‌లో వచ్చిన లింకులపై సామాజిక మాధ్యమాల్లో వచ్చే లింకులను క్లిక్ చేయ రాదు. బలమైన పాస్‌వర్డు, యూజర్లు ఎప్పటిక ప్పుడు మారుస్తు ఉండాలి. దీని ద్వారా ఇతరులు సులబంగా పాస్‌వర్డు యాక్సెస్ చేయడం కష్టమవుతుందని సూచించారు. సోషల్ మీడియా చెట్లలో అయితే వాటి పాస్‌వర్డు పాలసీకి అనుగుణంగా బలమైన పాస్‌వర్డులను ఉపయోగించాలని వివిధ రకాల అన్‌లైన్ అకౌంట్ల కోసం విభిన్న పాస్‌వర్డు పెట్టుకోవాలి. అన్నింటికి ఒకేపాస్‌వర్డు పెట్టుకోకూడదని సూచించారు. యువతులు, మహిళలు, జాగ్రత్తలు తీసుకోవాలి, అకౌంట్ సెక్యూరిటి స్థాయిను ఎప్పటికప్పుడు పరిశీలించుకోవాలి. యూజర్లకు సంబంధించిన ప్రతిచిన్న విషయాన్ని సోషల్‌మీడియాలో పోస్టుచేయరాదు. సమాచారాన్ని పరిమితంగానే పోస్టుచేయాలని, సైబర్ వేదింపులకు పాల్పడే అకౌంటులను బ్లాక్‌చేయాలని అవసరమైతే పోలీసులకు కంప్లైంట్‌ఇవ్వాలని సూచించారు. నిబంధనలు పాటిస్తు సైబర్ నేరాలపై తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ రఘువీర్ రెడ్డి తెలిపారు.

---



## టిడిపిలో వర్గపోరు..!

**: ధర్మారంకు కలిసి రాని కెయి వర్గీయులు**

**: అయోమయంలో కార్యకర్తలు..**

**: మండలంలో పట్టు నిలుపుకు నేదెవ్వరు...**

**: సైకిల్‌కు శాపంగా మారుతున్నవర్గాల పోరు**

**ప్యాపిలి డిసెంబరు11 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికలకు ఏడాదిన్నర సమయం ఉండగా రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ఉమ్మడి కర్నూలు జిల్లా రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ముందస్తు వ్యూహలతో రాజకీయ నేతలు పావులు కదుపుతున్నారు. ఎవ్వరికి ఎవ్వరు తీసిపోని విధంగా రాజకీయ పోరుకు సిద్దపడుతున్నారు. నంద్యాల జిల్లాగా మారిన తరువాత జరుగుతున్న తొలి ఎన్నికలలో విజయమే లక్ష్యంగా రాజకీయ పార్టీల అదినేతలు పోరాడుతున్నారు రాష్టంలోనే అత్యంత రాజకీయ ప్రాధాన్యత కలిగిన డోన్ నియోజకవర్గ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. నియోజకవర్గంలోని బేతంచెర్ల, ప్యాపిలి, డోన్ మండలాలలో రాజకీయాలు రసవత్తరంగా కోనసాగుతున్నాయి. నియోజకవర్గంలో అత్యంత రాజకీయ చతురత కలిగిన ప్యాపిలి మండలంలోని రాజకీయ పోరు ఉత్కంఠగా మారింది. దశాబ్దాలుగా మండలంలో రాజకీయ చక్రాన్ని తిప్పిన కోట్ల, కెయి కుటుంబాలకు గ్రామాలలో బలమైన వర్గాలు ఉన్నాయి. మారు తున్న రాజకీయాల పరిణామాల వల్ల నియోజకవర్గంలో కోట్ల,కెయి కుటుంబాల రాజకీయ ప్రాబల్యానికి గండి పడిందని చెప్పవచ్చు. గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థిగా పోటి చేసిన కెయి.ప్రతాప్ ఓటమి చెందటం వల్ల నియోజకవర్గ రాజకీయాలకు దూరంగా ఉన్నారు. కోట్ల కుటుంబం కూడ నియోజకవర్గాన్ని వదిలిపెట్టి ఆలూరు నియోజకవర్గంపై దృష్టి సారించారు. దీనితో డోన్ నియోజకవర్గం నుండి టిడిపికి దిక్కెవరనే సంశయంలో నాయకులు, కార్యకర్తలు ఉన్న సమయంలో డోన్ పర్యటనకు వచ్చిన చంద్రబాబు ఏకంగా ధర్మారం సుబ్బారెడ్డిని టిడిపి అభ్యర్థిగా ప్రకటించి రాజకీయ సంచలనం సృష్టించారు. టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన ధర్మారం సుబ్బారెడ్డి టిడిపి అధిష్టానం నిర్ధేశించిన కార్యక్రమాల నిర్వహణలో ముందడుగు వేస్తున్నారు. టిడిపికి కంచుకోటగా గుర్తింపు ఉన్న ప్యాపిలి మండలంలో బలంగా ఉన్న కెయి మద్దతుదారులు దర్మారంకు వ్యతిరేకంగా పావులు కదుపుతూ తెరపైకి కెయి.ప్రభాకర్‌ను తీసుకుని వచ్చి రాజకీయంగా పావులు కదుపుతున్నారు. డోన్ నుండి కెయి.ప్రబాకర్‌కు టిడిపి టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండ మండలంలో టిడిపి కార్యక్రమాలను వేరుగా నిర్వహిస్తున్నారు. అధిష్టానం సంజాయిషి కోరినప్పటికి తగ్గకుండ ధర్మారం నిర్వహించే కార్యక్రమాలకు దీటుగా కార్యక్రమాలను నిర్వహిస్తూ సత్తాను చాటుతున్నారు. గతంలో టిడిపికి మెజారిటిని అందించే ప్యాపిలి మండలంలో టిడిపిలో రగులుతున్న అధిపత్య, వర్గపోరు సైకిల్‌కు గండికోడుతున్నది. మండలం లో 63వేలఓట్లు, పట్టణంలో 13వేలఓట్లు ఉన్నాయి. 2014 ఎన్నికలలో వైకాపా అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథరెడ్డికి స్వల్ప మెజారిటిని అందించిన మండల ప్రజలు 2019 ఎన్నికలలో ఏకంగా బుగ్గనకు 9600 మెజారిటిని అందించి ఆదరించారు. అత్యధిక మెజారిటిని అందించిన ప్యాపిలి మండలంలో అభివృద్ధి పనులు చేపట్టి బలంగా పాతుకుని పోయిన బుగ్గన రానున్న ఎన్నికలలో గతంలో కంటే అధికంగా మెజారిటిని సాధించాలనే లక్ష్యంగా పని చేస్తుంటే టిడిపి నాయకులు మాత్రం వర్గపోరుతో బలహీన పడుతున్నారు. ప్యాపిలి మండలంలో సైకిల్ పార్టీలో వర్గపోరు అగ్రనేతలకు తలనొప్పిగా మారింది. డోన్ నుండి పోటిచేస్తామని మాజీ మంత్రి కెయి.ప్రభాకర్ ప్రకటించడం వర్గ పోరుకు నిదర్శనంగా చెప్పవచ్చు. అతిపెద్ద మండలమైన ప్యాపిలిలో నెల కోన్న విబేధాలను పరిష్కరించాల్సిన అధిష్టానం కూడ నిమ్మకు నిరేత్తినట్లు వ్యవహరించడం సమస్యను జఠిలంగా మారింది. ధర్మారం మాత్రం కార్యక్రమాలతో దూసుకుని పోతున్నప్పటికి కలిసిరాని క్యాడర్‌తో ఏమి చేయాలో అర్థం కాక దిక్కులు చూస్తు న్నారు. ఏది ఏమైనప్పటికి ప్యాపిలి మండలంలో టిడిపిలో నెలకున్న గ్రూపు తగాదాలు ప్యాన్ పార్టీకి కలిసి వచ్చే అంశంగా మారిందని చెప్పవచ్చు.

---

## ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండాలి - టీజీ

**: ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ దక్షిణ ఆంధ్రప్రదేశ్ విభాగం నూతన కమిటీ**



**కర్నూలు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** ఆర్యవైశ్యులకు ఎలాంటి సమస్యలు వచ్చిన పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందు ఉంటానని రాజ్యసభ మాజీ సభ్యులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్ టీజీ వెంకటేష్ స్పష్టం చేశారు .కర్నూల్ నగరంలోని హోటల్ మౌర్య ఇన్ పరిణయ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ దక్షిణ ఆంధ్రప్రదేశ్ విభాగం నూతన కమిటీ ప్రమాణ స్వీకారంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యువ పారిశ్రామికవేత్త,ఆర్య వైశ్య హక్కుల సాధన సమితి అధ్యక్షుడు టీజీ భరత్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ ప్రెసిడెంట్ టంగుటూరు రామకృష్ణ ,నేషనల్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య తోపాటు రాష్ట్ర దక్షిణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కా సుబ్బరాజు, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఇల్లూరు సుధాకర్, రాష్ట్ర కార్యదర్శి జగదీష్ గుప్తా, సంయుక్త కార్యదర్శులు శేషగిరి శెట్టి, గుండా శ్రీధర్, కర్నూలు జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ శెట్టి, నంద్యాల జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు,ఆర్య వైశ్య హక్కుల సాధన సమితి మీడియా విభాగం చైర్మెన్ ఎస్.కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ గ్లోబల్ చైర్మన్ టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ ఐకమత్యంగా ఉండే సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని పిలుపునిచ్చారు .ప్రపంచంలోని ఆర్యవైశ్య సంఘాలన్నీ ఒకతాటిపైకి వచ్చి ఆర్యవైశ్యుల సత్తా చాటాల్సిన అవసరం ఉందన్నారు.మాజీ ముఖ్యమంత్రి దివంగత రోశయ్య సహకారంతో వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయాలపై ప్రభుత్వ పెత్తనం లేకుండా చేశామని,ఇది ఆర్యవైశ్యులకు మాత్రమే సాధ్యమైంది అన్నారు. ఆర్యవైశ్య సంఘాలకు సంబంధించి నిధుల సమీకరణ, వాటి ఖర్చుకు సంబంధించి జవాబిదారితనం కమిటీ పెద్దలకు ఉండాలని ,అప్పుడే ఆశించిన ప్రయోజనం నెరవేరుతుందన్నారు .మిగతా సామాజిక వర్గాలతో పోలిస్తే ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఐక్యత తక్కువగా కనిపిస్తుందని, భవిష్యత్తులో అందరూ ఐకమత్యంగా ముందుకు సాగాలన్నారు. ఆర్యవైశ్య సంఘాల్లో స్వచ్ఛందంగా సేవలు చేసేందుకు ముందుకు రావాలన్నారు .ఆర్యవైశ్యులను ఎవరు ఇబ్బందులకు గురిచేసిన సహించేది లేదని, వెంటనే స్పందిస్తామన్నారు. ఇందుకు సంబంధించి నెల్లూరు, అనంతపురం జిల్లాలో జరిగిన సంఘటనలను ఆయన ఉదాహరించారు.

2లో

---

## డ్రైనేజి కాలువలు,రోడ్లను త్రవ్వి తగలేస్తున్నారు..!

**: పునర్ నిర్మాణానికి మొహం చాటేస్తున్న గుత్తేదారుడు** 2లో

**శ్రీశైలంప్రాజెక్టు,డిసెంబర్11,ప్రభాతవార్త** రోడ్లు,డ్రైనేజి కాలువలు త్రవ్వి తగలేస్తాం మా ఇష్టా రాజ్యం మాకు చేప్పేందుకు అదికారులకు సహసమేక్కడిది...? అన్న చందంగా సుండపేంటలోని మంచినీటి ఓవర్ హెడ్ ట్యాంకులు,కాలనీ నూతన పైపులైన్ల నిర్మాణా పనులను నిర్వహిస్తున్న గుత్తేదారుల క్రింద పనులను చక్కబెట్టుతున్న వ్యక్తుల వ్యవహారశైలి సుండిపేంట కాలనీ ప్రజలకు మింగుడుపడటంలేదు.సుండిపెంట కాలనీ ప్రజల మంచినీటి దాహర్తిని తీరేచ్ఛందుకు రమారమి ప్రభుత్వం 7 కోట్లరూపాయల నిధులను కేటాయించింది.పనులను చెజిక్కించుకున్న గుత్తేదారుడి జాడ సుండిపెంటలో కానరాడు. టెండర్ దక్కించుకున్న గుత్తేదారుడే తానే స్వయాన పనులు నిర్వాహిస్తున్నాడా...? లేక బినామీలకు అప్పగించి తమ వాటా తాము సర్ధుబాటు చేసుకున్నాడా...? అనేది వెలుగు చూడాల్సి ఉంది.కాలనీలో నూతన పైప్‌లైన్ల పనుల నిర్వాహణ స్థానికంగా ఉన్నా జలవనరులశాఖ అదికారుల సమన్వయం కూడా లేకుండా ఇష్టారాజ్యాంగా వ్యవహరిస్తున్నాడని స్థానిక జలవనరులశాఖ అదికారులు మాట్లడుకోవడం గమనార్హం.పైపులైన్ నిర్మాణా పనులను పర్యవేక్షించాల్సిన ఆర్‌డబ్ల్యూఎస్ అదికారుల జాడ మచ్చుకైన కానరావడం లేదన్నది కాలనీలో విమర్శలు వేల్లువేత్తుతున్నాయి. గుత్తేదారుని ఇష్టారాజ్యం అన్నట్టుగా జేసిపి వాహనంతో కాలనీ రోడ్లను,డ్రైనేజి కాలువలను సైతం ద్వంసం చేస్తు పైపులైన్లను ఇష్టారాజ్యంగా వేస్తు కాలనీ వాసుల మాటలు కూడా పట్టించుకోకుండా వ్యవహరించడంపై పలువురు పెదవి విరుస్తున్నారు.ద్వంసం చేసిన రోడ్లు,డ్రైనేజి కాలువల పునర్ నిర్మాణం మాటేంమిటని అడిగిన పనులను చక్కబెట్టుతున్న గుత్తేదారుని బినామి దారుడు సరియైన సమాదానంకు కూడా తెలపకపోవడం ఈయన వెనక నడిపిస్తున్నా అజ్ఞాత వ్యక్తులేవ్వరన్నది కాలనీ ప్రజలకు అర్దం కాని ప్రశ్నగా మిగిలింది.పైపులైన్ల నిర్మాణ పనుల పేరిటా ద్వంసం చేస్తున్న రోడ్లు,డ్రైనేజి కాలువల పనులను ఎవ్వరు నిర్మించాలి...? పైపులైన్ల పనులను చేయిస్తున్నా గుత్తేదారుడికి సంబందంలేదా...? మా పనులు మేము చేసుకుని పోతాం ద్వంసం చేసిన వాటి గురించి మాకు పట్టదు అన్నట్లుగా ఉన్న తీరుపై గుత్తేదారునిపై సంబందితశాఖ అదికారులు చర్యలకు ఉపక్రమించకపోవడ ంలో అంతర్యం ఏమిటని విమర్శలు వినబడుచున్నాయి. స్థానికంగా పైపులైన్ పనుల నిర్మాణ పనుల పేరిటా రోడ్లు,డ్రైనేజి కాలువలు ద్వంసం చేస్తున్నాడని గుత్తేదారునిపై పంచాయితీ సెక్రటరికి,సిబ్బందికి,ఆర్‌డబ్ల్యూఎస్ అదికారులకు స్వయాన కాలనీ వాసులు




---

## పల్లె బస్సులను.. ఎరుగని గ్రామాలు..!

**- సింగిల్ స్టాప్‌తో.. కోడుమూరులో ఆగని బస్సులు**

**- రద్దైన హైదరాబాద్ బస్సును పున:రుద్ధరించండి**

**- ప్రయాణీకుల అవస్థలను ఆలకించాలని వినతి**

**కోడుమూరు, డిసెంబర్ 11, ప్రభాతవార్తః** నాడు ప్రతి పల్లెకు ఆర్టీసీ బస్సు అన్న నినాదం .. నేడు పట్టణాలకే పరమితం చేశారన్న విమర్శలు ప్రయాణీకుల నుంచి గుప్పుమంటున్న విషయం తెలిసిందే. దీంతో గ్రామీణ స్థాయిలో ఉండే ప్రజలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు లేక ప్రయాణీకులు పడే అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పల్లె బస్సులను రద్దు చేయడంతో ఆయా గ్రామాల ప్రయాణీకులు గమ్యస్థానాలకు చేరేందుకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితం అని ఆర్టీసీ సంస్థ పెద్ద పెట్టున ప్రకటనలు చేసుకోవడం తప్ప ఆచరణలో ప్రయాణీకులకు అవసరమయ్యే విధంగా బస్సు సర్వీసులను తిప్పడం లేదని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. నియోజకవర్గంలోని కోడుమూరు, గూడూరు, సి.బెళగల్ మండలాలలోని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సర్వీసులు అరకొరగా కల్పిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కోడుమూరు నుంచి గూడూరు మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సు సర్వీసులు ఉండేవి. ఈ బసు్స సర్వీస్సు రద్దు చేసి గత ఐదేళ్లకు పైబడింది. అప్పటి నుంచి ఇప్పటి దాకా రాకపోకలను నిల్పివేశారు. అదే విధంగా కోడుమూరు నుంచి అనుగొండ, ముడుములగుర్తి, కొత్తపల్లి గ్రామాలకు బస్సు సర్వీసులను రద్దు చేశారు. పల్లె ప్రాంతాలకు రోడ్లు అనువుగా లేక పోవడం వల్లే బస్సు సర్వీసులను నిలుపుదల చేసినట్లు ఆర్టీసీ ఉన్నతాధికారులు ఒక సాకుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే సాకుతో తమ గ్రామాలకు బస్సు సర్వీసులను నిలుపుదల చేశారని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. ఒక మండలం నుంచి మరో మండలానికే బస్సు సర్వీసులు కల్పించక పోతే మారు మూల గ్రామాల పరిస్థితి ఏమిటనీ ప్రయాణీకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉంటే నియోజకవర్గ కేంద్రమైన కోడుమూరు మీదుగా ఎమ్మిగనూరు, ఆదోని ప్రాంతాలకు వెళ్లే బస్సులు కోడుమూరులో ఆగడం లేదు. ఆర్టీసి ఉన్నతాధికారులు సింగిల్ స్టాప్ పేరుతో కోడుమూరులో బస్సులు ఆపక పోవడంతో ప్రయాణీకులు ఈ సమస్యపై ఇప్పటికే అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకుపోయిన సందర్భాలు ఉన్నాయి. కోడుమూరుకు దగ్గర ఉన్న గ్రామాలకే బస్సు సర్వీసులు కల్పించక పోతున్నారు. ఇక దూర ప్రాంతాలకు కోడుమూరు నుంచి వెళ్లేందుకు బస్సు సర్వీసులు ఏ మేరకు కల్పిస్తారనేది ప్రశ్నార్థకమే. గతంలో మాజీ కర్నూలు ఎంపి ఎరాసు అయ్యపురెడ్డి హయంలో కోడుమూరు నుంచి రాత్రి పూట హైదరాబాద్‌కు వెళ్లేందుకు బస్సు సర్వీసు ఉండేది, ఈ సర్వీస్సు రద్దైన విషయం తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసి సంస్థను విలీనం చేయడంతో ఇక ప్రయాణీకులకు బస్సు సర్వీసులు పెరిగే అవకాశాలు ఉంటాయని అవస్థలు ఉండవని ఆశించినా .. ఇంత వరకు ఆర్టీసీ సంస్థలో ఎలాంటి మార్పులు కలుగ లేదని తెలుస్తోంది. దీంతో ఇప్పట్లో పల్లె వాసులకు రద్దు చేసిన గ్రామాలకు బస్సు సర్వీసులు పున:రుద్దరించే దాఖలాలు లేవనే చెప్పాలి.



# ఎస్ఐ,కానిస్టేబుళ్ల ఉద్యోగుల సంఖ్య పెంచాలి




**ఆలూరు,డిసెంబరు 11,ప్రభాతవార్త:** ఎస్ఐ,కానిస్టేబుళ్ల ఉద్యోగుల సంఖ్య పెంచాలని డివైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగేష్ అన్నారు. ఆదివారం డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సర్కిల్ నందు డివైఎఫ్ఐ మండల కార్యదర్శి మైనా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నాగేష్ మాట్లాడుతూ ఎస్ఐ,కానిస్టేబుళ్ల ఉద్యోగాల సంఖ్యను పెంచి అభ్యర్థుల వయో పరిమితిని మరియు పరీక్ష గడువును పెంచాలని కోరారు. సిఎం జగన్ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఏడాది 6700ఎస్ఐ, కానిస్టేబుళ్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని ఆ హామీ ప్రకారం మూడేళ్లకు 20,100 పోస్టులు విడుదల చేయాల్సి ఉన్నా మాట తప్ప ము. మడమ తిప్పము..అన్న ముఖ్యమంత్రి నిరు ద్యోగులకు ఇచ్చిన మాట ప్రకార ఉద్యోగాలను 6500ల నుండి 21వేలకు పెంచాలని డిమాండ్ చేశారు.గత ఐదేళ్లనుండి నోటిఫికేషన్లు లేకపోవడం తో లక్షలాది మంది నిరుద్యోగ యువతీ,యువకులు డిగ్రీ,పిజీలు చదువుకున్న ఏళ్ల తరబడి ప్రిపేర్ అయినా ఇప్పుడిచ్చిన నోటిఫికేషన్లో వయసు లేదు అనే కారణంతో ఉద్యోగాలకు దూరమయ్యే పరిస్థితి ఏర్పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అభ్యర్థుల వయోపరిమితి, ఉద్యోగాల సంఖ్య పెంపు,పరీక్ష సమయాన్ని కనీసం 3నెలలు పెంచాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో నిరుద్యోగులందరు ఏకమై ప్రభుత్వం దిగివచ్చేవరకు పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు లక్ష్మి నారాయణ, పోతురాజు,మండల ఉపాధ్యక్షులు వీరస్వామి,రవి,మండల సహాయ కార్యదర్శులు గిరిమూర్తి, ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల సామర్థ్యంతో నిర్మించాలి



**ఆలూరు,డిసెంబరు 11,ప్రభాతవార్త** : వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల పూర్తిసామర్థ్యంతో నిర్మించాలని రాయలసీమ కోఆర్డినేషన్ కమిటీ (ఆర్సిసి)నాయకులు ప్రకాష్,ప్రతాప్, రవి వర్మలు డిమాండ్ చేశారు. వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిలతో నిర్మించి ఆస్పరి మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తించాలని ఈ నెల 13న జరిగే బైక్‌యాత్రను విజయవంతం చేయాలని ఆర్సిసి నాయకులు ఆలూరు కేంద్రంలోని గెస్ట్‌హౌస్‌లో కరపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్న కరువు,వలస నివారణ కావాలంటే వేదావతి ప్రాజెక్టును 8టిఎంసిల పూర్తి సామర్థ్యంతో నిర్మించాలని, అలాగే ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలన్నారు. వేదావతి నది ద్వారా మనం 10టిఎంసిల నీటిని తీసుకోవడానికి అవకాశం ఉన్నా ఎందుకు ఈ ప్రాజెక్టు సామర్థ్యం 8టిఎంసిల నుండి 3టిఎంసిలకు కుదించారో చెప్పాలన్నారు. ఏపిఆర్సిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నరసింహయ్య మాట్లాడుతూ ఆస్పరి మండలాన్ని ఆయకట్టు మండలంగా గుర్తిస్తే సుమారు రూ.60వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. 20వేల కుటుంబాలు,40గ్రామాలకు సాగు,తాగునీరు అందుతాయన్నారు. 13న ఉదయం 9గంటలకు ఆలూరు అంబేద్కర్ సర్కిల్ నుండి ప్రారంభమయ్యే ఈ అవగాహన యాత్ర మొలగవల్లి,కొట్టాల,జోహరాపురం, ఆస్పరి,చిగిలి,బిణిగేరి,విరుపాపురం మీదుగా ఆదోని సబ్‌కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగి అక్కడ వినతిపత్రం అందచేయడంతో ముగుస్తుందన్నారు. ఆర్సిసి చేపట్టే ఈ బైక్‌యాత్ర అవగాహన కోసం మాత్రమేని విమర్శలకు తావు ఇవ్వదని అందు కోసం పార్టీలకతీతంగా ప్రజలు,విద్యార్థులు,మేధావులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## ఎస్సీ కమీషనర్‌కు వినతి పత్రం



**నందికొట్కూరు,డిసెంబర్ 11,ప్రభాతవార్త:** దళితులకు ఇచ్చిన ఇళ్ళ స్థలాల్లో ప్రభుత్వ భవనాలు నిర్మించ వద్దని కోరుతు ఎస్సీ కమీషనర్ విక్టర్ ప్రసాద్‌కు దళిత నాయకులు వినతి పత్రం అందజేశారు. ఆదివారం కర్నూలుకు వచ్చిన కమీషనర్‌ను దళిత నాయకులు రోశన్న, ప్రభాకర్ కలిసి మండల పరిధిలోని వడ్డెమాను గ్రామంలో దాదాపు 20 ఏళ్ళ క్రితం దళితులు ఇళ్ళు నిర్మించుకునేందుకు స్థలాలు ఇచ్చారని అయితే వారు ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా ఇళ్ళు నిర్మించుకునేందుకు జాప్యం జరిగిందని ఈ లోగా దళితుల స్థలాలలో ప్రభుత్వ భవనాలు నిర్మించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకుంటున్నారని దీనిని ఆపాలని వారు కమీషనర్‌కు వినతి పత్రం అందజేసి తగిన న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు.

## పాత్రికేయుడి పెళ్లికి హాజరైన రాజకీయ నాయకులు



**హొలహర్వి,డిసెంబరు 11,ప్రభాతవార్త :** మండల పరిధిలోని పచ్చారుపల్లి గ్రామంలో ఆదివారం ఐన్యూస్ పాత్రికేయుడు జనార్ధన్ పెళ్లికి పలువురు రాజకీయ నాయకులు,కార్యకర్తలు, రిపోర్టర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సోదరులు,వైసిపి నాయకుడు గుమ్మనూరు నారాయణస్వామి, గుమ్మనూరు శ్రీనివాసులు,జడ్‌పిటిసి లింగప్ప,మండల కన్వీనర్ భీమప్పచౌదరిలు నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన వధూవరులు మంత్రి సోదరులకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. అదేవిధంగా తెదేపా ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ,తెదేపా నాయకులు వీరభద్రగౌడ్‌లు నూతన వధూవరులను ఆశీర్వదించగా నూతన వధూవరులు వారిని శాలువా,పూలమాలతో సన్మానించారు. రాజకీయ నాయకులు,రిపోర్టర్లు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోకవరంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**నందికొట్కూరు(గోకవరం)డిసెంబర్ 11,ప్రభాతవార్త:** కొత్తపల్లి మండలం గోకవరం గ్రామంలోని శ్రీమతి గుణంపల్లి నారాయణమ్మ వైద్యశాల నందు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఆదివారం సంఘమిత్ర మరియు ఐఎంఏ మహిళా డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిబిరంలో వివిధ గ్రామాల నుండి వచ్చిన దాదాపు 150 మందికి పరీక్షలు చేసి వైద్య చికిత్సలు నిర్వహించారు. అలాగే గర్భవతులకు, చర్మవ్యాధి గ్రస్తులకు, చిన్న పిల్లలకు వైద్యం చేసి ఉచితంగా మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.నర్మద, డా.వసుధ, డా.హారిత, డా.జ్యోతివాణి, డా.షబ్నం, సంఘమిత్ర డా.ఉదయ్‌శంకర్, చిలుకలవాసుదేవరెడ్డి, గోకవరం అవాస ప్రముఖులు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వెల్దుర్తిలో ఈ నెల13న ఉద్యోగ మేళా

**వెల్దుర్తి,డిసెంబర్11,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన వెల్దుర్తి మండల మహిళ సమాఖ్య కార్యాలయంలో ఈనెల 13న ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు వైకెపి ఏపిఎం చంద్రశేఖర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం,సీడాప్-డిఆర్‌డిఏ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 20 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతి,యువకులకై ప్రముఖ కంపెనీలైన స్పెన్సర్,సిస్ సెక్యూరిటీస్‌లలో ఉద్యోగాలకై ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు.ఎంపికైన అభ్యర్థులకు రూ.10వేల నుంచి 20వేల వరకు జీతం ఉంటుందన్నారు.ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతి,యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.మరిన్ని వివరాలకు 7893125882,9014296452,7569068058 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## పండ్ల మొక్కలు పంపిణీ



**దేవనకొండ,డిసెంబరు 11,ప్రభాతవార్త :** కర్నూలు జిల్లా మాజీ ఎస్పీ ఆకె రవికృష్ణ ఐపిఎస్ దత్తత గ్రామమైన కప్పట్రాళ్ల గ్రామంలో సే ట్రీస్ సంస్థ ద్వారా ఆగ్రో ఫారెస్ట్‌లో భాగంగా ఆదివారం రైతులకు పండ్ల మొక్కలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రోగ్రాం మేనేజర్ బి నారాయణ మాట్లాడుతూ జిల్లా మాజీ ఎస్పీ ఆకె రవికృష్ణ ఐపిఎస్ సహకారంతో గ్రామంలోని 10మంది రైతులకు 1500మొక్కలు అందచేశామన్నారు. మామిడి,సపోటా,శ్రీగంధం, టేకు,నిమ్మ, దానిమ్మ మొక్కలను ఉచితంగా 15ఎకరాల పొలానికి పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో కప్పట్రాళ్లను హార్టికల్చర్ హబ్‌గా మార్చడానికి మావంతు కృషి చేస్తామని తెలియజేశారు. ఈ పండ్లతోటలను ప్రకృతి వ్యవసాయ పద్దతులలో పండించే విధంగా రైతులకు అవగాహన కల్పిస్తూ కావాల్సిన శిక్షణలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విఓఏ సుధాకర్,గ్రామ రైతులు సిలార్‌సాహెబ్,రాజు,మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అవగాహన సదస్సు

**హొళగుంద,డిసెంబరు 11,ప్రభాతవార్త :**గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ దాసనాయక్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ,మండల స్థాయి అవగాహన సదస్సు ఈ నెల 13,14వ తేదీల్లో హొళగుందలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. కావున సర ్పంచ్‌లు,ఎంపిటిసిలు, జడ్‌పిటిసి,మండల స్థాయి అధికారులు,పంచాయతీ కార్యదర్శులు తప్పకుండ హాజరు కావాలన్నారు. అదేవిధంగా ప్రతి సచివాలయంలో రోజుకు ఒక్కొక్క సచివాలయం నుండి 50శాతం సిబ్బంది హాజరు కావాలని తెలిపారు.

## ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన

**- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆయుర్వేద వైద్యశిబిరం**




**ఆదోనిటౌన్, డిశంబర్11, ప్రభాతవార్త ;** పట్టణంలోని లయన్స్ క్లబ్ చిన్మయ మిషన్, సినర్జీ నేచురల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక చిన్మయమిషన్ ఆవరణలో ఆదివారం మెగా ఆయుర్వేద క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపులో బెంగళూరు ఆయుర్వేద డాక్టర్ రక్షణ, రేఖ, పవిత్ర ఉచితంగా వైద్యపరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి వారికి జాగ్రత్తలు, సూచనలు తెలియజేశారు. దాదాపు 200 మందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, అనారోగ్యానికి గురైతే వెంటనే డాక్టర్లను సంప్రదించి చికిత్సలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్‌లు డా.గోపీనాథ్, ప్రసాదరావు, పట్టణ అధ్యక్షుడు ధర్మారెడ్డి, సభ్యులు ఓంప్రకాష్, నీలామోహన్, గోవిందరావు, శ్రీనివాసమూర్తి, సుధారాణి, చిన్మయమిషన్ సెక్రటరీ రఘునాథ్, సభ్యులు కవిత తదితరులు పాల్గొన్నారు.

## భీమునిపాడులో తెలుగు దేశంకు బారీ షాక్

**: 100కుటుంబాలు వైసిపి తీర్థము**



**భీమునిపాడు(కోవెలకుంట్ల)డిశంబరు 11,ప్రభాతవార్త :** మండల పరిదిలోఓని భీమునిపాడులో తెలుగు దేశం పార్టికి బారీగా షాక్ తగిలినట్లు అయింది.ఇక్కడ దాదాపు 10సంవత్సరాల నుండి తెలుగు దేశం పార్టికి ఎదురు లేకుండా ఉండేది.అయితే ఇటీవల జరిగేన కొన్ని పరిమాణాల దృశ్య అ పార్టికి మూల పురుషులు గ్రామంలో లేకుండా పోయారు.దీనితో ఇక్కడ తెలుగు దేశం పార్టికి అండగా ఎవరు లేరు.దీనితో తెలుగు దేశం పార్టి వీడి గ్రామంలో దాదాపు 100కుటుంబాలు యంఎల్ఎ కాటసాని సమక్షంలో వైసిపి తీర్థము పుచ్చుకున్నారు. అపార్టికి చెందిన మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రామసుబ్బమ్మ,అలాగే అనిల్‌కుమారరెడ్డి నేతృత్వంలో 100కుటుంబాలు వైసిపి తీర్థము పుచ్చుకున్నారు.వీరందరికి యంఎల్ఎ కాటసాని కండువ కప్పి పార్టిలోకి అహ్వానించారు.

## సేవాస్తంబ్ జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక



**కర్నూలు జిల్లా పరిషత్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** అఖిలభారత ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ ఉద్యోగ సంఘాల సమాఖ్య (సేవాస్తంబ్) కర్నూలు జిల్లానూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికయ్యింది. శనివారం కర్నూలు నగరంలోని అంబేద్కర్ భవన్‌లో రాష్ట్ర కన్వీనర్ పూలవీరయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అధ్యక్షులుగా ఎం.మునిస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎం.గోపాల్, ట్రెజరర్‌గా గుర్రాల శ్రీనివాసులు ఉపాధ్యక్షులుగా పూలకుమార్ సాయినాథ్‌తోపాటు 26 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయిన డి.సి.హెచ్. మాలకొండయ్య నూతన కమిటీ సభ్యుల పేర్లను ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాస్తంబ్ సంఘాన్ని 1969లో కర్నూలు జిల్లా వాసి శ్రీ దామోదరం సంజీవయ్యకేంద్ర మంత్రిగా ఉన్న సమయంలో ఏర్పాటు చేశారన్నారు.జాతీయ స్థాయిలో 18 రాష్ట్రాల్లో రాష్ట్ర కమిటీలు ఉన్నాయన్నారు. సేవాస్తంబ్ అన్ని శాఖల్లో ఉన్న ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేసి పరిష్కారం చేసే దిశగా కృషి చేయాలని కోరారు. ఉద్యోగులకు ఎటువంటి సమస్య వచ్చిన తమకు అండగా సేవాస్తంబ్ ఉందని భరోసా నింపాల్సిన అవసరం ఉందని పేర్కొనా న్నరు. ఆ దిశగా నూతన కమిటీ సభ్యులు ఉత్సాహంగా పని చేసి సేవాస్తంభ్‌ను మరింత ముందుకు తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలోహైదరాబాద్ నుంచి చంద్రశేఖర్, మహేష్‌బాబు, కోటయ్య, పిఆర్ నుంచి ఎస్.వెంకట రమణ జిల్లాలోని వివిధ శాఖల్లో పని చేసే ఉద్యోగులు పాల్గొన్నారు.

## అబాకస్ పోటీల్లో సత్తా చాటిన 'రైమ్స్' విద్యార్థులు



**కర్నూలు జిల్లా పరిషత్, డిసెంబర్ 11, ప్రభాతవార్త :** ఇంటర్నల్ అర్థమాటిక్ కాంపిటీషన్‌లో రైమ్స్ యూసిమాస్ ఎన్.ఆర్.పేట, ఏ.క్యాంపువిద్యార్థులు సత్తా చాటారు. ఆదివారం రైమ్స్ అకాడమి డైరెక్టర్ రూపా ఆధ్వర్యంలో జరిగిన వివిధ విభాగాల కాపిటీషన్‌లో కేవలం 8 నిమిషాల్లో 200 లెక్కలు చేసి తమ విద్యార్థులుప్రతిభను కనబరిచారని అకాడమీ డైరెక్టర్ రూపా తెలిపారు. రీసోర్స్ ఫ్యాకల్టీ ఫర్ రీజనింగ్ ఎ మ్యాథమ్యాటిషన్ ఆర్గనైజేషన్ పుస్తక రచయిత శ్రీ హరగోపాల్ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగాహాజరై విద్యార్థులకు మహుమతులను అందజేశారు. కార్యక్రమంలో యూసిమాస్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎన్.సురేష్, శ్రీకాంత్, రమా, ఆధ్వర్యంలో జరిది. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులుపాల్గొని హర్షం వ్యక్తం చేశారు.

## చలో విజయవాడకు బయలుదేరిన దళిత నాయకులు



**హొళగుంద,డిసెంబరు 11,ప్రభాతవార్త :** దళితుల హక్కుల కోసం ఆరాటం,న్యాయం కోసం పోరాటం కార్యక్రమంలో భాగంగా చలో విజయవాడ కార్యక్రమానికి దళిత నాయకులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు ఆర్జె ప్రకాష్ మాదిగ నాయకత్వంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి సదస్సుకు చిప్పగిరి లక్ష్మీనారాయణ మాదిగ ఆధ్వర ్యంలో హొళగుంద మండల నుండి మండల కన్వీనర్ వెంకటేష్ మాదిగ,హొలహర్వి మండలం నుండి యల్లప్ప మాదిగ నాయకత్వంలో చలో విజయవాడకు ఎమ్మార్పీఎస్ నాయకులు,కార్యకర్తలతో విజయవాడకు వెళ్లడం జరిగిందన్నారు.

## దళితునిపై దాడి చేసిన వారిని అరెస్టు చేయాలి -ఎంఆర్‌పిఎస్ఎస్



**వెల్దుర్తి,డిసెంబర్11,ప్రభాతవార్త :** మండలంలోని కలుగోట్ల గ్రామానికి చెందిన దళితుడు మద్దిలేటిపై దాడి చేసిన అగ్రవర్ణాలు,బిసిలపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం.రమేష్,ఉమ్మడి జిల్లాల కో-ఆర్డినేటర్ మాదాపురం గిడ్డయ్య డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆదివారం ఆయన బాధితుడు మద్దిలేటి అతని బంధువులతో కలిసి వెల్దుర్తి పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించారు.ఈ సందర్భంగా బొందిమడుగుల టి.ఎం.రమేష్ మాట్లాడుతూ ఈనెల7న మద్దిలేటి క్రిష్ణాపురం గ్రామానికి వెళ్లి తిరిగి స్వగ్రామమైన కలుగోట్లకు రాత్రి 9.30 నిమిషాలకు వెళుతుండగా అదే గ్రామానికి చెందిన అగ్రవర్ణాల వారు,బిసిలు మద్యం సేవించి కాపు కాచి ముగ్గురు కలిసి కట్టెలతో మూకుమ్మడిగా దాడి చేశారన్నారు.అయితే స ్పృహకోల్పోయిన మద్దిలేటిని వారు వదిలేసి పోగా తేరుకున్న అతను తమ బంధువుల ఇంటికి వెళ్లి సమాచారం ఇచ్చి మరుసటి రోజు 8వతేదిన వెల్దుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి వైద్యచికిత్సలు చేయించుకొని స్థానిక పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడన్నారు.నేటికి పోలీసులు కేసు నమోదు చేయకపోవడం విచారకరమన్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపి దళిత మద్దిలేటికి అండగా ఉండాలని బాధిత కుటుంబానికి రక్షణ కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎమార్పీఎస్ఎస్ అధ్యక్షులు మద్దిలేటి,కలుగోట్ల మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనతో ప్రజలు విసుగు చెందారు-తెదేపా

**- గుంటుపల్లిలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం**



**వెల్దుర్తి,డిసెంబర్11,ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజానీకం వైకాపా పాలనతో విసుగు చెందారని మండల తెదేపా నాయకులు గుంటుపల్లి ఈదుల వెంకటరాముడు అన్నారు.మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఆదివారం పత్తికొండ తెదేపా ఇంచార్జ్ కెఇ శ్యాంబాబు ఆదేశాల మేరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఈదుల వెంకటరాముడు తెదేపా నాయకులు రాజశేఖర్,కార్యకర్తలతో కలిసి గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ పాలక ప్రభుత్వం వైఫల్యాలను వివరించారు.గత తెదేపా హాయంలో జరిగిన అభివృద్దిని ప్రజలకు వివరించారు.ప్రజల సమస్యలను అడిగి తెలుసుకునాత్నరు.రానున్నది తెదేపా ప్రభుత్వమని అంతవరకు ఓపిక పట్టాలని ప్రజలకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్‌లు,బూత్ యూనిట్ ఇంచార్జ్‌లు జయరాజశేఖర్,దామరాజు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**గూడూరు, డిసెంబర్ 11 ప్రభాతవార్త ః** గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 విద్యా సంవత్సరంలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారికి బోధనలు అందించిన అధ్యాపక బృందం,ప్రధానోపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానం చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో పూర్వ విద్యార్థి శుభాకర్ మాట్లాడుతూ 35 ఏళ్ల కింద ఇక్కడ చదివి మరల ఇక్కడ కలుసు కోవడం ఎంతో అదృష్టంగా బావిస్తున్నానన్నారు. రిటైర్డు ప్రధానోపాధ్యాయులు హనుమన్న మాట్లాడుతూ విద్యార్థులకు విద్యార్థి దశ ఎంతో కీలకమన్నారు. పూర్వవిద్యార్థులు ఖలీల్,తిమ్మన్న,భాస్కర్,మల్లికార్జున,రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**- ఆనాటి జ్ఞాపకాలు గుర్తు చేసుకున్న పూర్వపు విద్యార్థులు**

**- చదువుకున్న పాఠశాలను, విద్య నేర్పిన గురువులను ఎన్నటికీ మరువరాదు**

గడివేముల, డిశంబర్11, ప్రభాతవార్త ; ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము చదువులమ్మ చెట్టు నీడలో.. అనే ఓ సినీ గేయ రచయిత రాసిన పాట అక్షర సత్యమయ్యింది. నేడు పూర్వపు విద్యార్థులు ఓ చోటు చేరుకుని ఆనాటి జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. మూడున్నర దశాబ్దాల తర్వాత ఆనాటి విద్యార్థులు 37 సంవత్సరాల తర్వాత (1984-85 బ్యాచ్) ఒక చోటుకు చేరుకుని ఆప్యాయంగా పలకరిం చుకున్నారు. ఆనాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. చిలిపి తగాదాలను గుర్తు తెచ్చుకుని ఆద్యంతం ఉల్లాసంగా సంతోషంగా గడిపారు. తమ కుటుంబ సభ్యుల బాగోగులను అడిగి తెలుసుకు న్నారు. నాటి గురువులను ఘనంగా సన్మానించారు. వివరాల్లోకి వెళితే.. గడివేములలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1984-85 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారంనాడు స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ,డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ చిత్రపటాలకు,నాటి ప్రధానోపాధ్యాయుడు మహాదేవరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పూర్వ విద్యార్థులు అందరూ కలిసి పాఠశాల అభివృద్ధికి దాదాపు రూ.లక్ష ఖర్చు పెట్టారు. స్కూల్‌లో నూతన స్టేజి నిర్మాణం, అలాగే తాగు నీటి పైపులైన్ ఏర్పాటు, పాఠశాలలోని తెలుగు,ఇంగ్లీష్, ఉర్దూ మీడియాలకు రూ.8వేలు చొప్పున రూ.24 వేలు అందజేశారు. అలాగే తమ తోటి స్నేహితుల ఆర్థిక పరిస్థితి బాగాలేని వారికి సాయం అందించారు. నాటి ఉపాధ్యాయులు సీతమ్మ, చంద్రశేఖర్‌రెడ్డి, నాగిరెడ్డి, జయరామిరెడ్డి, త్రి వెంగలయ్య, అటెండర్ నాగన్న, ప్రస్తుత ఇన్‌చార్జి హెచ్ఎం దస్తగిరమ్మ, పూర్వ విద్యార్థులు రేవూరి శ్రీనివాసులు, సుబ్బలక్ష్మమ్మ, లింగేశ్వరరెడ్డి, సురేష్‌రెడ్డి, శిరుపా శ్రీనివాసరెడ్డి, వెంకట కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఉరుకుంద ఆలయ చైర్మన్‌గా నాగరాజుగౌడ్ ప్రమాణ స్వీకారం



**- ప్రమాణస్వీకారోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**

**కౌతాళం, డిశంబర్11, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద గ్రామంలో కొలువై ఉన్న ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిలో ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ అధికారి ఈఓ వాణి చేతులమీదుగా ఆలయ నైతన చైర్మన్ నాగరాజుగౌడ్ 11 మంది సభ్యులతో కలిసి ప్రమాణ స్వీకారం చేశారు. ఇందులో సభ్యులు కబ్బేరు వెంకోబ, ఎరుకల నరసమ్మ, జెల్లికి మారతమ్మ, హరిజన అపర్ణ, రెడ్డిగీత, రమణి, లక్ష్మిరెడ్డి, విజయేంద్రరెడ్డి, బుల్లి నరసింహులు, జంగం రేణుక, ఈరప్పలు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, యువ నాయకులు ప్రదీప్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వాణి, ఆలయ అర్చకులు ఘనంగా ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. స్వామి దర్శనం అనంతరం సభ ప్రాంగణం చేరుకుని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. నూతనంగా ఆలయ చైర్మన్‌గా ఎన్నికైన నాగరాజుగౌడ్‌ను, 11 మంది సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే అందరూ కలిసికట్టుగా ఆలయ అభివృద్ధికి సహకరించాలని కోరారు. రాబోయే రోజుల్లో మరింత ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటారని నన్ను గెలిపించినందుకు ప్రతిఒక్క కార్యకర్తకి సేవ చేస్తానని చెప్పారు. ప్రమాణ స్వీకారంలో భారీ ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చంద్రశేఖరవర్మ, సీఐ ఎరిషావలి, కోసిగి ఎస్ఐ, ఆలయ సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, ఎంపీపీ అమ్రేష్, జెడ్పీటీసీ అనురాధ, బుజ్జిస్వామి, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా,, మున్నాసాహెబ్, రామన్నగౌడ్, శివగౌడ్, బసవరాజ్, ఏకంరెడ్డి, గురునాథరెడ్డి, స్కూల్ చైర్మన్ రామన్న, సత్యస్వామి, సమద్, సర్పంచ్ పాల్‌దినకర్, మాజీ సర్పంచ్ అవతారం, సర్పంచ్ వీరేష్, కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

**- టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డిపై మండిపడ్డ ఎమ్మెల్యే :**

టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు తలపెట్టిన 'ఇందే కర్మ మన రాష్ట్రానికి' అనే కార్యక్రమంలో భాగంగా టీడీపీ ఇన్‌చార్జి తిక్కారెడ్డి మండలంలో తిరుగుతున్నాడు. ఇందే కర్మ జగన్ పై కాదు మీరంతట మీరే చంద్రబాబుపై ఇదేం కర్మరా బాబు అని మీరే పెట్టుకుని ప్రచారం చేసుకోవాలని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ఎద్దేవా చేశారు. మూడు సంవత్సరాల్లో జేబులో చిల్లర రాక ఇదేం కర్మరా బాబు అని టీడీపీ నాయకులు తిరుగుతున్నారన్నారు. టీడీపీ రాబోయే రోజుల్లో రాదు... ప్రజలు మెచ్చిన నేత జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి ప్రజల మద్దతుతో సీఎంగా గెలుపొందుతారని చెప్పారు. చేశారు. ఈసారి తాను నాలుగోసారి ప్రజల మద్దతుతో ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశంలో వర్గ విబేధాలతో కొట్టుమిట్టాడుతున్న తరుణంలో ఈసారి తిక్కారెడ్డికి టికెట్ రాదని, వచ్చినా గెలవలేడని చెప్పారు.



## తుఫాన్ దెబ్బకు.. తడిసి ముద్ద అయిన ధాన్యం

**జూపాడుబంగ్లా, డిసెంబర్ 11, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తూడిచెర్ల గ్రామంలో తుఫాన్ దెబ్బకు పంట పూర్తిగా నీటి మునిగి పంట దెబ్బ తిన్నదని అలాగే కోసిన పంట అంత తడిసి ముద్ద అయిందని రైతులు వాపోయారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి రైతులు తీవ్రస్థాయిలో నష్టపోయారని వారిని ఆదుకోవాలని రైతు సంఘం తాలుకా కన్వీనర్ అహమ్మద్ డిమాండ్ చేశారు. పంట భీమా ప్రతి పంటకు వర్తించేలా చేయాలన్నారు. పత్తి పంటకే కాకుండా మొక్కజొన్న, వరి, కందులకు భీమా వర్తించాలని, అదే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారీల నుండి రైతులను కాపాడాలని ఆయన కోరారు. రైతులు బోయ పుల్లయ్య, హారి, శ్రీను, రంజిత్‌బాష పాల్గొన్నారు.



## ఎస్‌సిలపై దాడులు,అవమానాలు ఎస్‌సి కమీషన్ చైర్మన్ దృష్టికి



**కర్నూలు, డిసెంబరు 11, ప్రభాతవార్త బ్యూరో :** జిల్లాలో ఎస్‌సిలపై జరుగుతున్న దాడులు,అవమానాలపై ఆంధ్రప్రదేశ్ ఎస్‌సి కమీషన్ చైర్మన్ మార్మూడి విక్టర్ ప్రసాద్ దృష్టికి తీసుకెళ్లినట్లు రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపకులు అనంతరత్నం మాదిగ తెలిపారు. ఆదివారం కర్నూలు జిల్లా పర్యటనకు విచ్చేసిన ఎస్‌సి కమీషన్ చైర్మన్ మార్మూడి విక్టర్ ప్రసాద్‌ని అనంతరత్నం మాదిగ మర్యాదపూర్వకంగా కలిశారు. కర్నూలు జిల్లాలో ఎస్‌సిలపై జరుగుతున్న దాడులు,అవమానాలు,అంబేద్కర్ విగ్రహాల ధ్వంసాలపై చైర్మన్ గారికి వివరించినట్లు తెలియజేశారు. అనంతరం చైర్మన్ మార్మూడి విక్టర్ ప్రసాద్‌ను శాలువా, పూలమాలతో సన్మానించి మోమెంటోను అందచేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు డిఎస్పీ మహేష్,త్రీటౌన్ సిఐ తబ్రేజ్,టుటౌన్ సిఐ తదితరులున్నారు.

## అక్రమ కర్ణాటక మద్యం ధ్వంసం

- సెబ్ సిఐ వెంకట్



**ఆలూరు, డిసెంబరు 11, ప్రభాతవార్త :** ఆలూరు మండలంలో పలు కేసుల్లో పట్టుబడిన అక్రమ కర్ణాటక మద్యం ధ్వంసం చేసినట్లు సెబ్ సిఐ ఎర్ర వెంకట్ తెలిపారు. ఆదివారం సెబ్ అధికారి అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాజశేఖర్ ఆద్వర్యంలో సెబ్ పోలీసులు సుమారు రూ.4లక్షల79వేలు విలువ గల మద్యంను ధ్వంసం చేసినట్లు సిఐ పేర్కొన్నారు.

## అన్ని దానములలో కెల్లా అన్నదానం గొప్ప

- వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ



**చిప్పగిరి, డిసెంబరు 11, ప్రభాతవార్త :** అన్ని దానములలో కెల్లా పవిత్రమైనది ఒక్క అన్నదానమేనని వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ అన్నారు. ఆదివారం గుంతకల్ పట్టణంలోని నారాయణపేటలో కొలువై ఉన్న శ్రీశ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో అమ్మవారు చాలా మహిమలు గల తల్లిగా ఈ మద్యకాలంలో పెద్దఎత్తున మహిళలు ప్రత్యేక పూజలు చేయించి దర్శనం చేసుకుంటు న్నారు. దేవాలయానికి వచ్చే భక్తులకు అన్నదానం చేయాలనే దేవాలయ కమిటీ పెద్దలు సూచన మేరకు గుమ్మ నూరు నారాయణ అన్నదాన కార్యక్రమునకు దేవాలయ కమిటీ సభ్యులకు రూ.10వేలు విరాళం అందచేశారు. గత శుక్రవారం రోజున కనకదుర్గమ్మ దేవాలయ అభివృద్ధి పనులకు రూ.1లక్ష విరాళంగా అందచేశారు. ఆర్‌బికె అడ్వైజర్ కమలమ్మ,బాలాజీ,శ్రీధర్‌లు పాల్గొన్నారు.

## నేడు కలెక్టరేట్‌లో స్పందన కార్యక్రమం

**నంద్యాల విద్య, డిసెంబరు 11, ప్రభాతవార్తః** ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకించి వాటిని పరిష్కరించేందుకు జిల్లా కేంద్రమైన నంద్యాలలో వైయస్ఆర్ సెంటనరీ హాల్‌లో స్పందన కార్యక్రమం సోమవారం ఉంటుందని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సామూన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతుందని జిల్లాస్థాయి అధికారులందరు స్పందన కార్యక్రమానికి హాజరుకావాల న్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్‌స్థాయిలో కూడ యధాతదంగా స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నారని సంబంధిత అధికారులు హాజరుకావాలని ఆయన తెలిపారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్

- **అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి**
- **అంబేద్కర్ ఆశయాలు నెరవేరుద్దాం**
- **ఎస్‌సి,ఎస్‌టి రాష్ట్ర చైర్మన్ విక్టర్ ప్రసాద్**

**దేవనకొండ, డిసెంబరు 11, ప్రభాతవార్త**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ప్రపంచ మేధావి అని రాష్ట్ర ఎస్‌సి,ఎస్‌టి కమీషన్ చైర్మన్ విక్టర్‌ప్రసాద్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కుంకనూరు గ్రామంలో జరిగిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు, గుమ్మనూరు నారాయణస్వామిలతో కలిసి విగ్రహా విష్కరణ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎస్‌సి,ఎస్‌టి రాష్ట్ర చైర్మన్ విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ ఎస్‌సి,ఎస్‌టి అణగారిన వర్గాలు ఐక్యమత్యంతో కలిసి ఉండాలని మన రాజ్యాంగ స్ఫూర్తి దాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చి ఆయన అడుగుజాడల్లో నడవాలని పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో బిసి,ఎస్‌సి, ఎస్‌టి,మైనార్టీ ఇతర అన్ని వర్గాలకు సముచిత స్థానం ఉండేలా రిజర్వేషన్లు కల్పించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అన్నారు. దేశంలో ప్రజలందరికి కుల,మతాలకు అతీతంగా స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతత్వం వంటి హక్కులను కల్పించిన మహోన్నత వ్యక్తిని మరువరాదన్నారు. బ్రిటీష్ పరిపాలన కాలంలోనే 1932లోనే 21సం॥లు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పనపై పోరాడిన వ్యక్తి అన్నారు. అంబేద్కర్ పుస్తకాలను చదివి జ్ఞానవంతులు కావాలన్నారు. అంబేద్కర్ విగ్రహాల ఏర్పాటుపై కొందరు వ్యక్తులు వ్యతిరేకించడం, అడ్డుకోవడం దారుణమన్నారు. బా ్యంకింగ్,బహుళార్ధ సాధక ప్రాజెక్టు,ఎలక్ట్రికల్ గ్రిడ్ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో అంబేద్కర్ కృషి అమోఘమన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకుని ప్రతిఒక్కరు సమాజంలో వ్యక్తిగత స్వార్థాలను విడనాడి,పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్ది వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని సూచించారు. మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని అంబేద్కర్ గురించి ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు. ప్రతిఒక్కరు ఐక్యతతో ఉండి ఆయన ఆశయాలను నెరవేరుద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్‌డిఓ మోహన్‌దాస్, తహశీల్దార్ సుదర్శనం,ఎంపిడిఓ గౌరీదేవి,గ్రామ సర్పంచ్ వీరమ్మ,జడ్‌పిటిసి కిట్టు,ఎంపిపి లక్ష్మీదేవి భర్త లుముంబా,వైసిపి మండల కన్వీనర్ కప్పట్రాళ్ల మల్లికార్జున,అంబేద్కర్ విగ్రహ నిర్వాహకులు చిన్న వెంకన్న,పెద్ద వెంకన్న,కిషోర్,మహేష్,రామలింగ,వైసిపి నాయకులు మల్లికార్జునరెడ్డి,రంగన్న,పరమేష్, రామప్ప, జగదీష్,మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## జగన్ పాలనలో ఇదేమి ఖర్మ : కెఈ శ్యాంబాబు



**మద్దికెర, డిసెంబరు 11, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రజలకు జగన్ పాలనలో ఇదేమి ఖర్మ అని పత్తికొండ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కెఈ శ్యాంబాబు అన్నారు. ఆదివారం మండల కేంద్రమైన మద్దికెరలో హరిజన కాలనీ నందు ఇదేమి ఖర్మ ఈ రాష్ట్రానికి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కెఈ శ్యాంబాబు మాట్లాడుతూ ఒకవైపు ప్రజలు నిత్యం సమస్యలతో అల్లాడిపోతుంటే మరోవైపు వైసిపి నాయకులు మాత్రం అభివృద్ధి ఇదిగో అంటూ కేవలం మాటలతోనే గారడిలు చేయడం సిగ్గుచేటన్నారు. చేతకాకపోతే పదవులకు రాజీనామాలు చేసి,అభివృద్ధి చేయడం మాకు చేతకాదని ప్రజలకు క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ మాత్రం దానికే అభివృద్ధి గతంలో తెలుగుదేశం పార్టీ హయాంలో చేసిన అభివృద్ధి మాటేమిటన్నారు. అప్పుడు చేసిన అభివృద్ధి పనులకు నేడు పైపై మెరుగులు దిద్దుతూ వైసిపి నేతలు మేము చేసిన అభివృద్ధి ఇదిగో అని ప్రజలలో గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటన్నారు. త్వరలోనే వైసిపి ప్రభుత్వాన్ని తరిమేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మండలానికి నీటికొరత తీర్చిన ఘనత టిడిపిదేనని ప్రస్తుతం నిరుద్యోగ సమస్య,నిత్యవసర ధరలు అడ్డుగోలుగా పెరగడం, మద్యపానం,ఇసుక మాఫియా,అవినీతి,మహిళల భద్రత, దుర్మార్గమైన రోడ్లు,రాజధానిలో రాజకీయాలు నడుపుతూ ప్రజలను గాలికి వదిలేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న యాదవ్,గూడూరు ధనుంజయ,చంద్రశేఖర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, పెరవలి రామాంజనేయులు,పులి శేఖర్,పారా రాఘవేంద్ర,గడ్డం రామాంజనేయులు, విఠోబా, హుస్సేన్‌పీరా,భాష,పెసరబండ శ్రీనివాస్,గూడూరు కవిత,జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఅధ్యాపకుడు నిరంతర విద్యార్థే

**- విద్యావిధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా లెక్చరర్‌లు అప్‌డేట్ కావాలి**

**- రాయలసీమ యూనివర్శిటి వైస్‌చాన్స్‌లర్**



**నంద్యాల విద్య, డిసెంబరు 11, ప్రభాతవార్తః** మారుతున్న విద్యావిధానానికి ప్రభుత్వం తెస్తున్న నూతన విద్యావిధానంలో భాగంగా విద్యార్థులను మరింత అభివృద్ధి పథంలో ప్రయాణించేందుకు ప్రతి అధ్యాపకుడు పనిచేయాలని రాయలసీమ యూనివర్శిటి వైస్ ఛాన్స్‌లర్ ప్రొఫెసర్ ఎ ఆనందరావు పేర్కొన్నారు. నంద్యాల శ్రీరామకృష్ణ డిగ్రీ, పిజి కళాశాలలో అధ్యాపకులకు ట్రాన్స్‌ఫరేషన్ అఫ్ టీచర్స్ టు ఫెసిలిటేటర్ ఫర్ హెన్‌హాన్స్‌న్డ్ లర్నింగ్ కార్యక్రమాన్ని అటానమస్ కళాశాలలో చైర్మన్ డా.జి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన కలాశాలల డైరెక్టరు జి హేమంతరెడ్డి ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. బెంగుళూరుకు చెందిన ప్రొఫెసర్ కె ఎస్ గుప్తాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి అధ్యాపకుడు నిరంతర విద్యార్థి అని నేర్చుకోవాల్సిన అంశాలు చాల ఉన్నాయని అధ్యాపకులు ప్రస్తుత సమాజంలో వస్తున్న మార్పులకనుగుణంగా విద్యార్థులకు మంచి విద్యను అందిస్తు వారుమరింత ముందుకు పయనించేందుకు దోహదం చేయాలని కోరారు. ఇటువంటి కార్యక్రమాల వల్ల రీసర్చ్ పబ్లికేషన్స్ చేయుటకు కొత్త కొత్త అర్టికల్స్ రాయడానికి వారిలో నైపుణ్యం పెంపొందించడానికి విద్యార్థులను రీసర్చ్‌వైపు మక్కువచూపేవిధంగా చేయడానికి తోడ్పడుతుందన్నారు. కమ్యూనిటి సర్వీస్ ప్రాజెక్టు, షార్ట్‌టర్మ్, లాంగ్‌టర్మ్ ఇంటర్‌షిప్‌లకు విద్యార్థులకు తయారుచేయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈసందర్భంగా కంప్యూటర్ సైన్స్ విభాగాపు అధిపతి డా.యూవిఎస్ కుమార్ పిహెచ్‌డి థీసిస్, బిహేవియరల్ ఇంప్లికేషన్స్ అఫ్ ఫర్‌ఫార్మెన్స్, అప్పిరైజులు సిస్టం పుస్తకరూపంలో పబ్లిష్ చేయడం జరిగింది. ఆ పుస్తకానిన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ ఆనందరావు, ప్రొఫెసర్ కెఎస్ గుప్తా, చైరమ్మన్ డా.జి రామకృష్ణారెడ్డిలు అవిష్కరించారు. సమావేశంలో కళాశాల మేనేజర్ ప్రగతి, ప్రిన్సిపాల్ కెవివి సుబ్బయ్యతో పాటు ఉపాధ్యాయులు, లెక్షరర్‌లు విద్యార్థులు పాల్గొన్నారు.



## రేగడగూడూరులో గడపగడప కార్యక్రమం

**- వర్షంలోనే కార్యక్రమాన్ని కొనసాగించిన ఎమ్మెల్యే శిల్పా**

**- వైకాపా సంక్షేమ పథకాలపై ప్రజల విశేష స్పందన**

**వెలుగోడు, డిసెంబరు11, ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎమ్మెల్యేలు ఎల్లప్పుడు ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలను పరిష్కరించాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వారికి సకాలంలో అందుతున్నాయ తెలుసుకోవడానికి గడపగడప కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి వివరించారు. అదివారం మండలంలోని రేగడగూడూరు గ్రామంలో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి 65వ రోజు గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా అయన రాకతో వైకాపా నాయకులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం గ్రామంలోని ఎస్సీ కాలనీ, దుర్గమ్మ గుడి మీదుగా మైనార్టీ కాలనీల్లో కొనసాగింది. ప్రతి గడపలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కుల,మతాలకు, పార్టీలకు అతీతంగా అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని వారి అనందాన్ని సంతోషాన్ని ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పంచుకున్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో ప్రజల సమస్యలు తెలుసుకొని వాటిని పరిష్కరించడానికి నవరత్నాలు పేరిటా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. అలాగే ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన హామీలను 95 శాతం పూర్తి చేసి దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్నారన్నారు. ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే శిల్పా తెలపగా దానిని వెంటనే పరిష్కరించాలని సంబందిత శాఖ అధికారులకు అదేశించారు. మాండోస్ తుఫాన్ ప్రభావం వల్ల వర్షం కురుస్తున్న ఎమ్మెల్యే శిల్పా కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శ్రీశైల నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త శిల్పా భువనేశ్వరరెడ్డి, రేగడగూడూరు సర్పంచ్ రజియా, ఎంపీపీ లాలం రమేష్, వెలుగోడు మేజర్ గ్రామపంచాయితీ సర్పంచ్ వేల్పుల జయపాల్, వైకాపా మండల పట్టణ అధ్యక్షులు అంబాల ప్రభాకర్‌రెడ్డి, దేశం తిరుపంరెడ్డి, వెలుగోడు సింగిల్ విండో చైర్మన్ వంగాల నాగేశ్వరరెడ్డి,వైకాపా వెలుగోడు పట్టణ అధ్యక్షులు ఇలియాస్‌ఖాన్, ప్రధాన కార్యదర్శి రాంమోహన్‌రెడ్డి, మోతుకూరు నాయకులు నాగేశ్వరరెడ్డి, సుదర్శన్, లాయర్ అసీఫ్ అలి ఖాన్, అమీర్ అలి ఖాన్, గోవిందు, పాల్గొనగా అధికారులు తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీఓ అమానుల్లా, కార్యదర్శులు, వీఆర్‌ఓలు, అయా సచివాలయ సిబ్బంది, తదితరుల పాల్గొన్నారు.



## శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు, డిసేంబర్11, ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో(సర్కారి సేవగా)జరిపించబడుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకలా ్యణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు నిర్వహించాం

## వైఎస్సార్‌సీపీ నాయకుడి మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కాటసాని



**బనగానపల్లె, డిసెంబర్11, ప్రభాతవార్త:** మండలంలోని క్రిష్ణగిరి గ్రామ పంచాయతీలోని చెర్లొకొత్తురు గ్రామం నందు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు పెద్ద గొల్ల నడిపి తిమ్మయ్య(63) అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది.సమాచారం తెలుసుకున్న బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి చెర్లొకొత్తురులోని మృతుడి ఇంటికి చేరుకుని పెద్దగొల్ల నడిపి తిమ్మయ్య భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ మృతుని కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఏ కష్టం వచ్చిన తనను నేరుగా వచ్చి కలవచ్చని మృతునికి కుటుంబానికి భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట ఎస్ఐ పి.రామిరెడ్డి,వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్‌రెడ్డి,క్రిష్ణగిరి గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ నాగేషుడు,క్రిష్ణగిరి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఒంటెద్దు సుజాతరెడ్డి,ఒంటెద్దు చెన్నపురెడ్డి,ఒంటెద్దు పాపిరెడ్డి,ఒంటెద్దు రాము,భూపాల్‌రెడ్డి,యాగంటిరెడ్డి,నక్కా రామస్వామి,అంగిరేకుల లక్ష్మయ్య,నాగార్జున,రామకృష్ణ,బాలఉసేని,గడ్డం ఉసేని,గోపాల్ యాదవ్ తదితర వైసీపీ నాయకులు ఉన్నారు.

## పడగొట్టారు....ఎత్తివేయడం మరిచారు

-మున్సిపాలిటి అధికారుల పనితీరు



**నంద్యాల, డిసెంబరు 11, ప్రభాతవార్తః**

నంద్యాల పట్టణంలో మున్సిపాలిటి పరిధిలో అక్రమణలు తొలగించేందుకు అధికారులు హడావిడి చేసి తొలగించడం జరిగింది. ప్రజలు సంతోషించారు. పట్టణంలోని పద్మావతీనగర్, వన్‌టౌన్ ఏరియా, సాయిబాబానగర్, ఆసుపత్రి రోడ్డు, బొమ్మలసత్రం తదితర ప్రాంతాల్లో మున్సిపల్ అధికారులు జేసిబిలతో అక్రమణలకు గురైన వాటిని తొలగించారు. తొలించేవరకు సంతోషంగా ఉన్నారు. అయితే రోడ్డు విస్తరణపేరుతో కొంత స్వంత ఇళ్లు ఉన్నవారు. హోటల్స్, ఆసుపత్రులు, షాపుల యజమానులు మెట్లను జేసిబిలతో పగలగొట్టారు. కాల్వలపై ఉన్న మెట్లు తొలగించడంతో ఇళ్ళల్లోకి దుకాణాల్లోకి వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు అత్యుత్సాహంతో మూన్నాళ్ళ ముచ్చటగా అక్రమణల పేరుతో కాల్వలపై ఉన్న అక్రమ నిర్మాణాలను ద్వంసం చేశారు. ఆ తరువాత పడగొట్టిన కాంక్రింట్ దిమ్మెలు, ఇటుకలను కాల్వల్లో అలగే వదిలేశారు. అలా వదిలివేయడంతో మురికినీరు పోకుండా అడ్డంపడి దుర్వాసనతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. సలీం నగర్, ప్రియాంకనగర్, పద్మావతీనగర్‌లోని ప్రాంతాల ప్రజలు మురికినీరుతో దోమలు విఫరీతంగా పెరగడంతో ప్రజలు అందోళన వ్యక్తంచేస్తున్నారు.మున్సిపల్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. హడావిడిగా అక్రమణలు తొలగించారే కానీ ఫుట్‌పాత్‌పై తిరిగి తోపుడు బండ్లు, దుకాణాలు వెలిశాయి. గత నెలాఖరులో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌనిస్లర్లు అందరు వారానికి ఒకసారి తొలగించిన వాటిపై పర్యవేక్షణ జరపాలని కోరారు. తిరిగి ఫుట్‌పాత్‌లపై దుకాణాలు, తోపుడు బండ్లు వెలసడంతో అందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరిగి అక్రమణలు తొలగించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## "అల్ట్రాటెక్‌లో మైన్స్ సేఫ్టీ వారోత్సవాలు .."

**కొలిమిగుండ్ల, డిసెంబరు 11, ప్రభాతవార్త :** మండలంలోని అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమలో మైన్స్ సేఫ్టీ వారోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యథిధిలుగా మైన్స్ సేఫ్టీ బెంగుళూరు సదరన్‌జోన్ డిప్యూటీ డైరెక్టర్ మలయ్ టికాదర్, అల్ట్రాటెక్ సిమెంట్ సౌత్‌జోన్ మ్యాన్‌ఫ్యాక్చరింగ్ ముఖ్య అధికారి జి.బాలసుబ్రమణ్యం, బళ్లారి జోన్ మౌన్స్ సేఫ్టీ అధికారి ఎమేష్ సావార్కర్, అల్ట్రాటెక్ యూనిట్ హెడ్ శివరాజ్ వరదరాజన్, సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమలో మైన్స్ సేఫ్టీ కోసం తీసుకుంటున్న చర్యలపై వారు ప్రశంశలు కురిపించారు. ఈ సందర్భంగా కార్మికులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా గని కార్మికుల భద్రత నాటకాలను ప్రదర్శించారు.